# సాంఘిక విజ్ఞానం

## SOCIAL SCIENCE - TELUGU

మూడవ తరగతి

STANDARD THREE

కాలావధి I

TERM I

# 1. నాకు ఇష్టమైన ప్రపంచం





నాపేరు మీనా,



నా ఇంటిలో...

చక్కగా పాడడం ఇష్టం.

రుచిగా తినడం ఇష్టం.

అవ్వ చెప్పే కథలు వినడం ఇష్టం.

అమ్మా నాన్నలతో షికారుకు వెళ్లడం ఇష్టం.

అన్నతో కలిసి పనులు చేయడం ఇష్టం.



నా పరిసరాల్లో...

ఇరుగు పొరుగు మిత్రులతో ఆటలాడడం ఇష్టం.

అంగడివీధికి వెళ్లడం ఇష్టం.

ఉద్యానవనంలో ఊయలలో ఊగడం ఇష్టం.

చిన్న చిన్న పోట్లాటలంటే ఇష్టం.

మైదానంలో చిన్న సైకిలు తొక్కడం ఇష్టం.



నా బడిలో...



చెట్లు నాటి పెంచడం ఇష్టం.

ఉపాధ్యాయులు నన్ను మెచ్చుకోవడం ఇష్టం.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఇష్టం.

పోటీపడి బడిపనులు చేయడం ఇష్టం.

బడి మిత్రులతో జట్టుగా సాయంత్రంపూట ఆడుకోవడం ఇష్టం.

**నీకు ఏవేవి చెయ్యాలంటే ఇష్టం? రాయి.**

**మీ...**

| ఇంట్లో | పరిసరాల్లో | బడిలో |
|---|---|---|
| | | |
| | | |
| | | |



లత, జమాల్, జాన్, మేరి వీళ్లందరు కూడా మూడవతరగతి చదువుతున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వాళ్ళేం చెపుతారో విందామా?



నా పేరు లత
నా తల్లిదండ్రులతో కిళాపాక్కం
గ్రామంలో నివసిస్తున్నాను. మా ఇంట్లో
ఒక ఆవు కూడా ఉంది.



నా పేరు జమాల్
నేను మా అన్న మా అవ్వ, తాతతో
నాగూరులో ఉంటున్నాం.



నా పేరు జాన్.
నేను నా చెల్లెలు మేరి, మా అత్త,
మామతో నివసిస్తున్నాం. మా ఇల్లు
తాంబరంలోని అంతస్తుల
మేడలో ఉంది.

నువ్వు ఎక్కడ ఎవరితో నివసిస్తున్నావు?
నీ చిత్రాన్ని నువ్వే గీసి, నీ గురించి రాయి.





ఇదే విధంగా ఉమ్మడి కుటుంబం, విడి కుటుంబం, చిన్న కుటుంబం, పెద్ద కుటుంబం లాంటి చాలా రకాల కుటుంబాలు ఉన్నాయి.



## నీ కుటుంబం విడి కుటుంబమా? ఉమ్మడి కుటుంబమా?



మా కుటుంబమంటే నాకు చాలా ఇష్టం. మా అమ్మ, నేను బడి నుంచి రాగానే ఆనందంగా దగ్గరికి తీసుకుంటుంది. బడిలో జరిగిన విషయాల్ని ఓపిగ్గా అడిగి తెలుసుకుంటుంది. మా అన్న నాతో ప్రతి సారీ పోటీ పడతాడు. నాకు కోపం వస్తుంది. మా తాత మా ఇద్దరికీ సర్ది చెపుతారు. మా అమ్మ నాన్న మాపైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. మా ఇంట్లో నేను స్వేచ్ఛగా ఉంటాను.

మీ ఇంట్లో నీ ముద్దు పేరు ఏది? ____________________

మీ ఇంట్లో నువ్వు మాట్లాడే భాష ఏది? ____________________

నీకు ఏడుపు వస్తే వెంటనే ఎవరిదగ్గరికి వెళుతావు? ____________________

భయంవేస్తే ఎవరివెనక చేరి దాక్కుంటావు? ____________________

అనారోగ్యంగా ఉన్నప్పుడు ఎవరు నీ దగ్గరుంటే బాగుంటుందనుకుంటావు?

____________________

తెలియక తప్పుచేస్తే ధైర్యంగా ఒప్పుకుంటావా? ఎవరి దగ్గర?

____________________

మీన తన వేలి ముద్రలతో, ఒక కాగితం మీద తమ కుటుంబ సభ్యుల చిత్రాలను గీసింది.



ఇలాగే నువ్వు కూడా మీ కుటుంబ సభ్యుల చిత్రాలు గీయి.

## మీ ఇంట్లో వాళ్లనడిగి వివరాలు సేకరించు.



మీ తాత చిన్నతనంలో ఏ ఊర్లో నివసించారు?

______________________________

మీ అవ్వ చిన్నతనంలో నివసించిన ఊరు ఏది?

______________________________

వాళ్లు చిన్నతనంలో తమ మిత్రులతో ఆడుకున్న ఆటలేవి?

______________________________



వాళ్ల స్నేహితుల పేర్లు తెలుసుకుని రాయి. ______________________

ఆటలాడేటప్పుడు జరిగిన తీపి జ్ఞాపకాల వివరాలను సేకరించు.

ఆ కాలంనాటి ఆటలు ఇప్పటికీ ఉన్నాయా? ________________



వాటిలో నువ్వు ఆడుకునే ఆటలేవి? ______________________

నీకు చాలాఇష్టమైన ఆటఏది? ఎందుకు?

______________________________

ఒంటరిగా ఆడుకుంటావా? మిత్రులతో ఆడుకుంటావా? ______________

ఎవరెవరితో ఆడుకుంటావు? ______________________________

______________________________



| బడిలో........ | ఇంట్లో........ |
| --- | --- |
| ______________ | ______________ |
| ______________ | ______________ |
| ______________ | ______________ |





మనం మనకుటుంబ సభ్యులతో ప్రేమగా నడుచుకోగలం.
ఇష్టమైన పనులు చెయ్యగలం. స్వేచ్ఛగా మాట్లాడగలం.
ఇది సుమతి, చరణ్‌ల ఇల్లు. తన అమ్మ, నాన్నతో కలసి, వాళ్లు చేసే పనులను చూడండి.









నువ్వు మీ కుటుంబ సభ్యులకు ఏ ఏ పనుల్లో సహాయపడతావు?

_______________ _______________

_______________ _______________

_______________ _______________

సెలవు రోజుల్లో మీ కుటుంబ సభ్యులతో ఎలా గడుపుతావు?

_______________ _______________

_______________ _______________

మీ ఇంటి చిత్రాన్ని గీయండి. దాని చుట్టూ మీకిష్టమైన చెట్లు, మొక్కలు, తీగలు మొదలైనవి అందంగా గీసి ఆనందించండి.













# 2. నా పరిసరాలు

మనం నివసించే పరిసరాల్లో మనతో పాటు రకరకాల ఆచార వ్యవహారాలున్న ప్రజలు కూడా నివసిస్తున్నారు. ఇలాంటి ప్రజల అవసరాల కోసం రహదారులు, రైలు మార్గాలు, అంగడి వీధులు, ప్రార్థన మందిరాలు మొదలైనవి ఏర్పరచబడ్డాయి. ఇదే విధంగా మీ పరిసరాల్లో ఏవేవి ఉన్నాయో చెప్పండి. లత, జమాల్, జాన్, మేరి తమ పరిసరాలను గురించి వివరిస్తున్నారు. మనం కూడా విందామా?



మేం కిళాపాక్కం గ్రామంలో ఉన్నాం. ఇక్కడ రహదారి ఐదు శాఖలుగా వెలుతోంది. కాబట్టి మా గ్రామానికి ఆ పేరు వచ్చిందట. మా గ్రామంలో చాలా ఇళ్ళున్నాయి. మా వీధిలో ఒక తాగునీటి కొళాయి, ఒక చౌక దుకాణం ఉన్నాయి. మా ఇంటికి సమీపంలో ఒక చిన్న అంగడి ఉంది. అప్పుడప్పుడు మా అమ్మ ఆ అంగడిలో నాకు మిఠాయిలు కొని ఇస్తుంది. మా నాన్న చెన్నైలో చిన్న హోటల్‌లో పనిచేస్తారు. సెలవు రోజుల్లో మాత్రం ఇంటికి వస్తారు.

కళ, వాసంతి నా మిత్రులు. అంతా కలిసే బడికి వెళుతాం. సాయంకాలం తొక్కుడుబిల్ల ఆట ఆడుతాం. నా మిత్రుల తల్లిదండ్రులు వ్యవసాయదారులు. మా వీధిలో ఉన్న వారంతా కలసి అన్ని పండుగలు చేసుకుంటాం. ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని ఆనందిస్తాం.

లత మిత్రులు ఎవరెవరు?

లత ఇంటికి సమీపంలో ఏవి ఉన్నాయి?

తామున్న ప్రాంతంలో నివసిస్తున్న వారితో కలిసి లత ఏయే పండుగలు జరుపుకుంటుంది?



నేను, మా అమ్మ, పిన్ని, చిన్నాన్నలతో కలసి మా అవ్వ తాతల ఇంట్లో నాగూరులో నివసిస్తున్నాం. మేము బెస్త కుటుంబీకులం. మా ఇల్లు సముద్ర తీర ప్రాంతంలో ఉంది. మాఇల్లు చాలా పాతబడిపోవడంతో కొత్త ఇల్లు నిర్మించుకున్నాం. ఇంటి చుట్టూ మొక్కలు, చెట్లు పెంచుకుంటున్నాం. మా వీధిలో 30 ఇండ్లు ఉన్నాయి. ఇక్కడ నివసించే వారంతా దాదాపు బెస్తవారే.



జమాల్ ఎవరెవరితో నివసిస్తున్నాడు?
జమాల్ ఇల్లు ఎక్కడుంది?
జమాల్ ఇల్లు, పరిసరాలను ఊహించి చిత్రం గీయి.

మేం మా అత్తతోపాటు నివసిస్తున్నాం. మా ఇల్లు తాంబరంలో ఉంది. మేమున్న అంతస్తుల మేడలో దాదాపు 40 కుటుంబాలు ఉన్నాయి. మా అమ్మ, నాన్న విధినిర్వహణలో ఎప్పుడూ బయటి ఊళ్లకు ప్రయాణిస్తుంటారు. ఎందుకంటే బడికి రాకుండా నిలిచిపోయిన పిల్లల్ని గుర్తించి, తిరిగి బడిలో చేర్పించే పని మా అమ్మానాన్నలది. కాబట్టి మేం మా అత్తతో ఉంటాం. మా మేడలోని పిల్లలందరం సాయంకాలం కలిసి ఆడుకుంటాం. ఐతే వేర్వేరు పాఠశాలలకు పోతున్నాం. మేరీకి వండలూర్ జంతు ప్రదర్శనశాలంటే చాలా ఇష్టం. ఎందుకంటే అక్కడ జంతువులు, చెట్లు అధికంగా ఉన్నాయి.





జాన్, మేరి ఇల్లు ఎక్కడుంది?
వాళ్లెందుకు అత్తతో పాటు నివసిస్తున్నారు?
వండలూర్ జంతు ప్రదర్శనశాల మేరికి ఇష్టం. ఎందుకు?
నువ్వు నివసించే ప్రాంతం వీటిలో ఎలాంటిదిగా ఉంటుంది?
వాళ్లలాగా నీ గురించి నీ నివాసప్రాంతం గురించి, కుటుంబం గురించి రాయగలవా? ఉపాధ్యాయుని సహాయంతో రాయండి.

చిత్రాన్ని చూడు. నువ్వు ఎలా నడచుకుంటే
నీ ఇరుగుపొరుగు వారు నిన్ను ఇష్టపడతారు?












మీ ఇంటి చుట్టుపక్కల నివసించేవాళ్లలో నీకిష్టమైన వాళ్లు ఎవరెవరు?
ఎందుకిష్టం? వాళ్లు, అందరితో ఎలా నడచుకుంటారు?



మీ ఇంటికి ఇరుగు పొరుగున ఉన్న పెద్దలతో సంభాషించి జవాబులు రాయి.



| అడగవలసిన ప్రశ్న | మీ ఇంట్లో | మీ స్నేహితుని ఇంట్లో |
|---|---|---|
| ఎన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నారు? | | |
| మీ ఇంటికి సమీపంలో నీకిష్టమైన ప్రదేశాలు ఏవైన రెండు రాయి. | | |
| మీ ప్రాంతంలో లేనివి, అయితే అత్యవసరమైనవిగా భావించే సౌకర్యాలు ఏవేవి? | | |

## నా బడిలో...

మన ఇల్లు తర్వాత, మనం ఎక్కువ సమయం గడిపేచోటు బడి మాత్రమే. ఉపాధ్యాయులతో, తోటి విద్యార్థులతో చక్కగా కలిసిఉండే అవకాశం ఉంది. కాబట్టి బడికూడా ఒక కుటుంబమే.



కింద ఇచ్చిన చిత్రాలలో నువ్వు నివసించే ప్రాంతానికి రంగు వెయ్యి.



ఉపాధ్యాయుల సహాయంతో సరైన వాక్యాలను ఏర్పరచండి.

నా పరిసరాలలో →

జంతు ప్రదర్శన శాల
బడి
దుకాణాల సముదాయం
రక్షకభట నిలయం
ఉద్యానవనం
మందుల అంగడి
వైద్యశాల
గుడి
మసీదు
చర్చి

→ ఉంది
లేదు.




పై ప్రకటనలను చూడు. వాటిని ఎందుకు రాశారు? వీటివల్ల జరిగే మంచి ఏది? వీటిని పాటించకపోవడం వల్ల జరిగే ఫలితాలు ఏవి?



ఎంగిలి ఉమ్మివేయడంవల్ల పరిసరాలు అపరిశుభ్రమౌతాయి. వ్యాధులు వ్యాపిస్తాయి.

____________________

____________________

____________________

____________________

నువ్వు నీ బడిలో తెలుసుకున్నవి.

____________________

____________________

## 3. బడికి వెళ్లే దారిలో...

బడికి వచ్చే దారిలో రోజూ మనం అనేక రకాల చెట్లు, రంగురంగుల పక్షులు, రకరకాల వాహనాలు, వేర్వేరు శబ్దాలు, పరిచయమైన మనుషులు, చాలారకాల దృశ్యాలను చూస్తుంటాం. వీటివల్ల ఒక్కొక్కరోజూ, ఒక్కొక్కఅనుభవం పొందుతుంటాం.



ఇవి మీనా బడికివచ్చేదారిలో చూసిన దృశ్యాలు.

నువ్వు బడికి వచ్చేదారిలో ఏమేం చూస్తావు?

వాటిలో నువ్వు చూసినవి కింది చిత్రాల్లో ఉంటే గుర్తించు.



నువ్వు బడికి వచ్చే దారిలో చూసే ఏదైనా దృశ్యాన్ని చిత్రంగా గీయి.

తాము నివసించేప్రదేశాన్ని మిగతా ప్రాణులు ఎలాతెలుసుకుంటాయో చూద్దామా?



ఆహారం వెతకడంకోసం వెళ్లే పక్షి,
తిరిగి తనగూటికి ఎలా చేరుకుంటుంది?



ఒక వేళ అది గాలిలో తనదారిని
ఏర్పరచుకుని ఉంటుందేమో!



చెట్టునుండి చెట్టుకు గెంతుతూ వెళ్లి, అడవిలో
ఆహారాన్ని వెతికే కోతి ఎలా తానుండే నివాసానికి
చేరుకుంటుంది? చెట్లే దానికి దారిగా కన్పిస్తాయా!



నీటిలో జీవించే చేప, తానున్న చోటును తిరిగి
ఎలా కనుగొంటుంది? నీటిలో దానికంటూ దారి
ఏర్పాటు చేయబడి ఉంటుందా!



నువ్వు ఇంటినుండి బడికి వెళ్లివచ్చే దారిని ఎలా తెలుసుకుంటావు?

మనం వెళ్లే దారిలో గుళ్లు, ఆసుపత్రులు, సంత, తపాల
కార్యాలయం, రక్షక నిలయం, రైలు నిలయం మొదలైన
ప్రదేశాల్ని గుర్తు పెట్టుకుంటాం. మనుషులమైన మనం ఒక
ఊరి నుండి మరొక ఊరికి వెళ్లడానికి రహదారుల్ని ఉపయోగిస్తున్నాం.

గ్రామాలలో కాలిబాటలుంటాయి. తారురోడ్లు గ్రామాలను పట్టణ రహదారులతో కలుపుతాయి. రహదారులు ప్రయాణానికి, ఉత్పత్తి చేయబడిన వస్తువుల రవాణాకు ఉపయోగపడుతున్నాయి. రహదారులలో ఎప్పుడూ వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. కాబట్టి మనం ఎడమవైపు ఉన్న పాదచారులకు కేటాయించిన దారిలోనే వెళ్లాలి.

పెద్ద పెద్ద నగరాల్లో రోడ్డు దాటడానికి వంతెనలు, సొరంగ మార్గాలు ఏర్పాటు చేయబడి ఉంటాయి. అవికాకుండా పాదచారులు రోడ్డు దాటాలంటే సూచనగా రోడ్డుమీద జీబ్రా గీతలు ఉంటాయి.

బడికి వెళ్లే దారిలో కొత్తవాళ్లెవరైనా పలకరిస్తే మాట్లాడరాదు.

వాళ్లెవరైనా బహుమతులు, తినుబండారాలు ఇస్తే తీసుకోరాదు.

నీ మిత్రులెవరైనా మీ ఇంటికి రావాలంటే నువ్వు కొన్ని గుర్తులు చెపుతావు కదా? ఇంకా సులభంగా దారి చెప్పడానికి చిరునామ ఉపయోగపడుతుంది.

**నీకు మీ ఇంటి చిరునామ తెలుసా?**

పేరు : ____________________

తండ్రి పేరు : ____________________

ఇంటి నంబరు : ____________ వీధి పేరు : ____________

గ్రామం : ____________ జిల్లా : ____________

రాష్ట్రం : ____________________

తపాల సంఖ్య : ____________________





మీ ఇంటికి ఉత్తరాలు చేరాలంటే చిరునామ చాలా అవసరం. చిరునామను మీరెప్పుడూ మరచి పోకూడదు. మీ ఇంటికి దారితెలియని సందర్భాలలో అది మీకు చేయూతనిస్తుంది.

మన ఇంటిని ఇతరులు సులభంగా కనుక్కోవడానికి కొన్ని కొండ గుర్తులు చెపుదామా?



పచ్చరంగు మిద్దె, పెద్ద మర్రిమాను, పక్కనేఉన్న కొత్తఇల్లు, మల్లె తీగలున్న ఇల్లు, రైలుపట్టాలకు సమీపంలో ఉన్నఇల్లు, రోజా మొక్కలు ఎక్కువగా ఉన్నఇల్లు, ఇలా చాలా గుర్తులు చెపుతాం. 'ఇల్లు' అనేది మనకు చూడడానికి, వినడానికి మంచిఅలవాట్లకు, ఆనందించడానికి ఇలా అనేక అనుభవాలనిస్తుంది.



నీకు ఇష్టమైన విధంగా మీ ఇంటికి దారి చెప్పగలవేమో ప్రయత్నించు.

ఆయా స్థలాల్ని సులభంగా గుర్తించడానికి మరొక మార్గం కుడివైపు, ఎడమ వైపులను తెలుసుకోవడం. ఇప్పుడొక చిన్న ఆట. మీ మిత్రులతో కలిసి ఆడు. దీని పేరు

'అద్దంలో బొమ్మ'



నువ్వు, నీ మిత్రుడు ఎదురెదురుగా, ఒకరినొకరు చూస్తూ నిలబడండి. నువ్వు నీ మిత్రుని, నీ మిత్రుడు నిన్ను ముఖం చూసుకునే అద్దంలాగా అనుకోవాలి. నువ్వు నీ కుడి చేతిని పైకెత్తు. నీ మిత్రుడు ఏ చెయ్యి పైకెత్తాలి? ____________________

నువ్వు నీ ఎడమ చెవిని తాకు. నీ మిత్రుడు ఏ చెవిని తాకాలి?

____________________

ఈ ఆటను మళ్లీ మళ్లీ ఆడండి.



నువ్వు మీ ఇంటి తర్వాత అధికంగా సమయం గడిపేది బడిలోనే కదా.
నీకు మీ బడి చిరునామా తెలుసా?

బడి పేరు : ______________________

వీధి : ______________________

గ్రామం : ______________ జిల్లా : ______________

రాష్ట్రం : ______________ తపాల సంఖ్య : ______________

నీలాగే కళ కూడా మూడవ తరగతి చదువుతోంది. రోజూ తన మిత్రులు ఆయిషా, మేఘనలతో బడికి వెళుతుంది. ఆ రోజు వర్షం పడుతూ ఉంది. ఆమె గొడుగు తీసుకుని వెళ్లింది. వాళ్లంతా ఒక గుంట దగ్గరికి చేరుకోగానే కప్ప బెక... బెక... క్రోక్... క్రోక్... మంటూ అరిచింది.











గుంట గట్టున ఒక కొంగ నిలుచుకుని ఉంది.





కళ కప్పలాగా గెంతి చూపింది. మేఘన చేతుల్నిచాపి కొంగలాగా ఎగరడానికి ప్రయత్నించింది. “నేను ఈ పక్షిని మా ఇంటిపైన చూశాను” అంది కళ. “కప్పలాగా గెంతడం ఇక ఆపు. నువ్వు తడిసిపోయావు చూడు” అని ఆయేషా అంది. వర్షం నిలిచిపోయింది. సూర్యుడు కనిపించాడు.





వాళ్లనీడ వాళ్ల ముందు కన్పించింది. వాళ్లు దుముకుతూ, పరుగెడుతూ తమ నీడను తాకాలని ప్రయత్నించారు. కానీ సాధ్యపడలేదు. మీ నీడను తాకగలను. కానీ నానీడను నేను తాకలేక పోతున్నానే? అంది ఆయేషా.

ఎందుకో నీకు తెలుసా?




పొలాలు దాటగానే అయ్యనార్ గుడి, దాని తర్వాత మామిడి తోపు వస్తాయి. మామిడి కాయలతో చెట్లు కళకళలాడుతున్నాయి. "నాకు మామిడికాయ తినాలని ఉంది" అంది కళ. తోపునుండి వచ్చిన ఒక కుక్కపిల్ల కూడా వారితోపాటు చేరింది. మాట్లాడుతూ వాళ్లు తారురోడ్డు చేరుకున్నారు. ఇంతలో ఒక బస్సు వచ్చింది. కుమార్ ఈ బస్సులోనే రోజూ బడికి వస్తాడు.





రోడ్డుకు అటువైపు ఒక  పెట్టె అంగడి. అక్కడే రోడ్డు దాటడానికి అడ్డంగా తెల్ల గీతలు వేయబడి ఉంటాయి. రోడ్డు పక్కనే వేచి ఉండి వాహనాలేవీ రాని సమయం చూసి రోడ్డుదాటారు. బడిగంట మోగుతుండగానే బడిలో ప్రవేశించారు.



కళ, మేఘన, ఆయేషా బడికి వచ్చేదారిలో చూసిన వాటిని రాయండి.

కళ లాగా గౌరి కూడా బడికి వెళ్లే దారి చిత్రం గీసింది. చూసి తెలుసుకోండి.


గౌరి గీసిన చిత్రం
ఉ
ప
తూ
ద
గౌరి ఇల్లు
రైలు పట్టాలు
నీటి తొట్టి
చర్చి
అంగడి
అంగడి
బావి
రవి ఇల్లు
కబీర్ ఇల్లు
కళ ఇల్లు
ఇల్లు
గుడి
ఇల్లు
అంగడి
అంగడి
మసీదు
బస్సు నిలయం
ఉద్యానవనం
మైదానం
బడి

- గౌరి ఇంటినుండి బడికి వచ్చే దారిని రంగువేసి చూపు.
- రవి బడికి వెళ్లగలిగే రెండు వేర్వేరు దారులను రంగువేసి గుర్తించు.
- కబీర్ ఇంటినుండి బడికి వచ్చే దారిలో ఎడమవైపున ఉండేది ఏది?

____________________________________________

- గౌరి బడికి వెళ్లాలంటే ఎన్ని మలుపులు దాటవలసి ఉంటుంది.
- చిత్రంలో ఒక ఇంటిని మీ ఇల్లుగా అనుకో, దానికి పక్కనే ఉన్న వాటిని పేర్కొను.
- చిత్రంలోని మీ ఇంటినుండి బడికి వచ్చే దారిని బాణం గుర్తుతో చూపు.
  వేరే దారి ఏదైనా ఉంటే దాన్ని గుర్తించు.

విద్యార్థులు జట్లుగా విడిపోండి. ఒక్కొక్క జట్టు చిత్రాన్ని చూసి మరిన్ని ప్రశ్నలు తయారు చేయాలి. ఒక్క జట్టు తయారుచేసిన ప్రశ్నలకు ఇంకోజట్టులోనివారు సమాధానాలు ఇవ్వండి.



మీ బడి మీ ఇంటికి దగ్గరగా ఉందా? దూరంగా ఉందా?
దగ్గర, దూరం అనే వాటిని ఎలా తెలుసుకుంటావు? రాయి.

నువ్వు బడికి వచ్చేటప్పుడు చూసేవి

☞ కుడివైపు ____________________________________________

____________________________________________

☞ ఎడమవైపు ____________________________________________

____________________________________________

రోజూ నీతో బడికి వచ్చేవారు ఎవరెవరు?



❖ ____________________________________________

❖ ____________________________________________

❖ ____________________________________________

మీ బడిలో చదివే స్నేహితులు ఎవరైనా నీ ఇంటికి దగ్గర్లో ఉన్నారా? వారి పేర్లు రాయి ____________________________________________

బడికి వెళ్లేటప్పుడు నువ్వు చూసిన మరపురాని సంఘటన ఏదైనా ఒకటి చెప్పు.

మీ గ్రామంలో ఉన్న నీటి వసరులకు ✓ చెయ్యి.

నది ☐ గుంట ☐ చెరువు ☐ చేతిపంపు ☐

కొళాయి ☐ బావి ☐ నీటి ఆధారాలు ఏవీ లేవు ☐

ఇంటినుండి బయటికి వచ్చినప్పుడు వాతావరణాన్ని గమనించావా?

ఈ రోజు వాతావరణం ఎలా ఉంది? ✓ చెయ్యి

| తేది | అధికమైన ఎండ | మితమైన ఎండ | గాలి | మబ్బులు | వర్షం | చలి |
|---|---|---|---|---|---|---|
| నిన్న | | | | | | |
| ఈ రోజు | | | | | | |

బడికి వెళ్లే దారిలో నువ్వు ఏ ఏ పనులు చేసేవారిని చూస్తావు?



________________________

________________________

________________________

________________________



దారిలో నువ్వు చూసే దృశ్యాల జాబితా తయారుచెయ్యి.

| సంఖ్య | భవనాలు | వృక్షాలు | జంతువులు | వస్తువులు |
|---|---|---|---|---|
| 1 | తపాల కార్యాలయం | వేప చెట్టు | కుక్క | చెత్త బుట్టి |
| | | | | |
| | | | | |
| | | | | |



**బాగా ఆలోచించు! ఇలా చెయ్యి,**

రెండు రోజుల పాటు నువ్వు బడికి వెళ్లే మార్గాన్ని నిశితంగా గమనించు. దారిలో కన్పించే స్థలాలకు కొన్ని గుర్తులు ఇవ్వబడ్డాయి.





ఇదే విధంగా నీకు నువ్వే స్వయంగా గుర్తులను తయారు చెయ్యి.

అటు తర్వాత చిత్రపటాన్ని గీయి.

నేను బడికి వెళ్లేదారి. నేనే గీసిన చిత్రపటం.





# 4. దిక్కులను తెలుసుకుందాం...




కవిత, పుష్ప ఇద్దరూ ఒకే బడిలో చదువుకుంటున్నారు. తమ ఇళ్ల నుండి బడికి ఎటు వైపు వెళ్లాలనేదాన్ని గురించి, ఇద్దరి మధ్య వాదన. "మనం ఎడమవైపు వెళ్లాలి" అంటుంది కవిత. "కాదు కుడివైపుకే వెళ్లాలి" అంటుంది పుష్ప. బడికి చేరుకునేంతవరకూ వాదన కొనసాగింది.



ఇద్దరూ తమ ఉపాధ్యాయిని రాకకోసం ఎదురు చూడసాగారు. ఉపాధ్యాయిని తరగతిలోకి ప్రవేశించిన వెంటనే పరుగెత్తి వెళ్లి "టీచర్! బడికి మా ఇంటి నుండి ఏ వైపుకు తిరిగి రావాలి? ఎడమవైపుకే కదా?" అంది కవిత. "లేదు లేదు, కుడివైపు తిరిగి రావాలి" అంది పుష్ప. ఉపాధ్యాయిని నవ్వుతూ "ఇద్దరూ సరిగ్గానే చెప్పారు" అన్నారు.

ఉపాధ్యాయిని ఎందుకలా చెప్పారు?

నువ్వు తెలుసుకోగలవా?

కవిత, పుష్ప ఎదురెదురు ఇండ్లలో నివసిస్తున్నారు. కవిత ఇంటి నుండి బయటికి వచ్చి ఎడమవైపుకి తిరిగి వెళ్తే బడికి చేరుకోవచ్చు. అదే విధంగా పుష్ప ఇంటి నుండి కుడివైపుకి తిరిగి వెళ్తే బడికి చేరవచ్చు. ఇవ్వబడిన చిత్రంలో కవిత ఇల్లు ఏది? పుష్ప ఇల్లు ఏది? కనిపెట్టండి. వారి పేర్లు రాయండి.





**ఒక ఆట ఆడుదామా?**

అందరూ ఉన్న చోటనే లేచి నిలబడండి. తరగతిలో నీకు ముందు ఉన్నది ఏది? ఎవరు? ____________________



ఇప్పుడు నీ ఎడమవైపు తిరుగు.
అక్కడ ఉన్నది ____________________

మరలా ఎడమ వైపుకి తిరుగు. అప్పుడు నువ్వు చూసినది ____________________





మరలా ఎడమ వైపుకి తిరుగు.
అక్కడ ఉన్నది ____________________

మళ్ళీ ఎడమ వైపుకి తిరుగు.
అక్కడ ____________________



ఇప్పుడు నువ్వు ఉన్న చోటునుంచే ఒక చుట్టు చుట్టి ఉంటావు. ఇదే విధంగా కుడివైపు కూడా చేసి చూడు.



**ఉపాధ్యాయునికి సూచన :**

విద్యార్థులు కుడివైపుకి తిరుగునప్పుడు వారు చూచే వస్తువులు లేక వ్యక్తులను మనసులో గుర్తించుకోవాలని చెప్పాలి. పుస్తకంలో రాయించాలి.

ఒక ప్రదేశం ఎక్కడుందో, అక్కడికి ఎలా చేరుకోవాలో తెలుసుకోవడానికి దిక్కులు, చిత్రపటాలు ఉపయోగపడతాయి.

మీ గ్రామంలో ఉన్న ఏదైనా ప్రదేశానికి, ఎవరైనా దారి అడిగితే మీరు చెప్పగలరా?...

దిక్కులు తెలిస్తే దారిచెప్పడం సులభం. ఎక్కడికి వెళ్లినా దిక్కులను గురించి తెలుసుకోవాలి.

మీరు దిక్కులను తెలుసుకోవాలంటే...

ఉదయాన్నే సూర్యునికెదురుగా నిలబడండి. రెండు చేతులనూ పక్కకు చాపండి.



సూర్యుడు ఉదయించే దిక్కు తూర్పు

దానికి ఎదురుగా ఉండే దిక్కు పడమర

కుడి చేతి వైపు దిక్కు దక్షిణం

ఎడమ చేతివైపు దిక్కు ఉత్తరం

నాలుగు దిక్కులు తెలుసుకున్నాం అందరం




ఇలాగే మనం వెళ్లే ప్రదేశంయొక్క దిక్కులను తెలుసుకోవచ్చు కదా?

ఉపాధ్యాయిని నాలుగు దిక్కులను గూర్చి చెప్పిన వెంటనే...

"టీచర్...! పుష్ప పాఠశాలకు వచ్చేటప్పుడు కుడివైపుకు తిరిగితే, నేను ఎడమవైపుకు తిరిగాను. వేర్వేరు ప్రదేశాలకు, వేర్వేరు మనుషులకు తగినట్లు దిక్కులు కూడా మారతాయా" అంది కవిత.

టీచర్ నవ్వుతూ కొన్ని చిత్రపటాలు చూపారు.

# రాముకు దిక్కులు చెప్పు






ఇప్పుడు కవితకు దిక్కులు అర్థం అయ్యాయి.

"నేనూ, పుష్ప బడికి వచ్చే దిక్కు ఉత్తరం" అంది కవిత. పుష్ప, కవిత పాఠశాలకు ఇంటి నుంచి ఉత్తర దిక్కుకు వస్తున్నారు.

ఇంటి నుండి కవిత ఎడమవైపు తిరుగుతుంది. పుష్ప కుడివైపుకు తిరుగుతుంది. అలా అయితే వారి ఇండ్లు వీధికి ఏ దిక్కులో ఉన్నాయి?

కవిత ఇల్లు వీధికి ________________ దిక్కులో ఉంది.

పుష్ప ఇల్లు వీధికి ________________ దిక్కులో ఉంది.







చిత్రపటం గీసేటప్పుడు ఎప్పుడైనా సరే రాత పుస్తకం పై భాగాన్ని ఉత్తర దిక్కుగా చేసుకో.

సూచనలు చదివి పేర్ల పలకల్ని రాయి.




చిత్రంలోని ఇంటిపై నీ వేలిని ఉంచు.

- ఇంటినుండి నేరుగా ఉత్తర దిక్కుకు వేలిని జరుపు. సంతకు చేరుకుంటావు.
- పడమరగా వేలిని జరుపు. అట్లే ఉత్తరదిక్కు వెళ్లు. అదే ఉద్యానవనం.
- ఇంటినుండి తూర్పుదిక్కుకు జరుపు. తర్వాత దక్షిణదిక్కుకు వెళ్లు. చివరలో ఉండేది కొబ్బరి తోపు.
- ఇంటినుండి నేరుగా దక్షిణ దిక్కుకు వెళ్లు. అదే ఆటల మైదానం.
- ఆట మైదానానికి తూర్పుగా వెళ్లు. బడి వస్తుంది.
- ఆటల మైదానానికి పడమరగా ఉన్నదే వస్తు ప్రదర్శన స్థలం.

## దిక్కులు చూపే పరికరం (దిక్సూచి)




భూమి మీదనే కొన్ని సందర్భాలలో మనకు దిక్కులను తెలుసుకోవడానికి వీలుకాదు. నాలుగు వైపులా నీళ్లే కన్పించే సముద్రాల్లో దిక్కులు ఎలా తెలుసుకోగలం? ఆలోచించండి. సముద్ర ప్రయాణం చేసేవారు దిక్కులను ఎలా తెలుసుకుంటారు? ఏ ప్రదేశంలోనైనా దిక్కులను కచ్చితంగా తెలుసుకోవడానికి ఉపయోగపడేదే దిక్సూచి. దీని ముల్లు ఎప్పుడూ ఉత్తర దిక్కునే సూచిస్తుంది.

దిక్కులు తెలుసుకోవడానికి సూర్యుడు ఎలా ఉపయోగపడుతున్నాడు? నాలుగు ముఖ్యమైన దిక్కులు ఏవి?





## నివాస స్థలాన్ని వెతుకుతూ...

దిన్నూరు అనేది ఒక చిన్న గ్రామం. గ్రామానికి ఉత్తర దిక్కులో పొలాలున్నాయి. పొలాలకు తూర్పు దిక్కున ఒక గుంట ఉంది. ఆ గుంటలో చాలా పక్షులు తమ కుటుంబంతో కలిసి జీవిస్తుండేవి. వాటిలో బాతు, కొంగ, లకుముకి పిట్ట (చేపలగువ్వ), వడ్రంగి పిట్ట స్నేహితులు.

ఎండాకాలం వచ్చింది. గుంటలో నీళ్లు తగ్గి ఎండిపోసాగింది.

పక్షులన్నీ గుమిగూడి గుంట ఎండి పోవడం గురించి చర్చించి ఏం చేయాలో ఆలోచించ సాగాయి.

"దిన్నూరుకు దక్షిణంగా ఒక గుంట ఉంది, అదెప్పుడూ ఎండిపోదు. మనం అక్కడికి వెళదాం" అన్నది బాతు.





“అయ్యో! అక్కడికి వద్దు. అక్కడ చెట్లుకాని, పొలాలుకాని ఉండవు. మనుషులు మాత్రమే ఉంటారు” అన్నది కాకి.



“ఒక సారి నేను ప్రయాణిస్తుండగా ఎక్కడో నది ప్రవహిస్తూ ఉండడం చూశాను. మా మిత్రులతో వెల్లి అదెక్కడుందో కనుగొని వస్తాను. తర్వాత మనమంతా అక్కడికి వెల్లి నివసిద్దాం” అంది కొంగ.



కొంగ దాని మిత్రులు దిన్నూరుకు దక్షిణంగా ప్రయాణించాయి. కాకి చెప్పినట్లు అక్కడ ఒక గుంట కన్పించింది. పక్కనే రహదారి, వాహనాల రద్దీ అధికంగా ఉంది. ఎన్నో భవనాలున్నాయి. తర్వాత అక్కడినుండి పడమర దిక్కుకు ప్రయాణించాయి. పడమరకు వెళ్లగా వెళ్లగా ఒక పెద్దనది గలగల పారుతూ కన్పించింది. నదికి సమీపంలో పెద్ద పెద్ద వృక్షాలు, పచ్చిక బయలు కన్పించింది.



ఆనందంగా కొంగలు తిరిగొచ్చాయి. మిగతా పక్షులతో తాము చూసిన ప్రదేశాన్ని గురించి వివరించాయి. పక్షులన్నీ తమ నివాసాల్ని కొత్త ప్రదేశానికి మార్చుకున్నాయి. నీటి కొరత లేకుండా హాయిగా జీవించాయి.



చిత్రంలో, పక్షులు వెదకిన నీటి వనరులు అవి ఉన్న దిక్కులను కనిపెట్టి గీయి.




పుట 155లోని చిత్రాన్ని చూడు.

- గౌరి, బడికొచ్చే దిక్కును చెప్పు.
- నదికి పడమరగా ఏం ఉంది?
- గుంటకు __________దిక్కులో గుడి ఉంది.
- చర్చికి__________ దిక్కులో ఉండేది రైలుమార్గం.

# 5. గమనిస్తూ నడవాలి



రాత్రి వర్షం కురిసింది.



ఉదయాన తేమగాఉన్న పాఠశాల మైదానంలో పిల్లలు ఆడుకుంటూ ఉన్నారు.

కొంతమంది పిల్లలు మట్టిలో గీతలు గీసి పామ్... పామ్... అని వాహనంలాగ శబ్దం చేస్తూ పరుగెత్తుతూ ఉన్నారు.

ఆనంద్ ఉపాధ్యాయుని పిలుచుకుని వచ్చి ఆ గీతల్ని చూపించాడు. "రోడ్డులాగ అయిపోయింది చూడండి" అన్నాడు. "మట్టిలో ఆడుకున్నది చాలు. అందరూ కాళ్ళుచేతులు కడుక్కుని తరగతిగదికి రండి".

తరగతిగది లోపలికి వచ్చిన పిల్లల్ని "ఏమి ఆడుకున్నారు?" ప్రశ్నించాడు ఉపాధ్యాయుడు.

"వాహనాలు నడిపాం." అని ఒకే గొంతుకలో బదులిచ్చారు పిల్లలు. "ఏయే వాహనాలు నడిపారు" ప్రశ్నించాడు ఉపాధ్యాయుడు. "బస్సు, కారు, ఆటో, రైలు, ద్విచక్ర వాహనాలు" అన్నది విజయ.

"జనం రద్దీ! వాహన శబ్దాల హోరు. సూర్య, రాము మా అందరి పైన నేలమీద ఉండే బురద నీళ్లను తీసి చల్లాడు" అన్నాడు ప్రకాష్.





“అందుకే నా చొక్కాకు మట్టి మరక అయింది. రాము, ఐజాక్ పోట్లాడుకుని కింద పడిపోయారు” అంది సీత.

“నేను వెనుకకు తిరగాలనుకున్నాను. ఈ లోపల ఐజాక్ చేతులు చాచి పరుగెత్తుకుని వచ్చినందువల్ల కింద పడిపోయాను” అన్నాడు రాము.



“అందరూ వాహనంలోనే పోయారా? ఎవరూ నడుచుకుంటూ పోలేదా” అని అడిగారు ఉపాధ్యాయుడు.

“నడవడానికి చోటేలేదు. ఎవరు ఎవరిని గమనించలేదు. ఎవరికి తోచినట్లు వాళ్ళు పరుగెత్తారు” అన్నాడు రవి.

“ఈవిధంగా ప్రతిరోజు రోడ్డులో కూడ గందరగోళం జరుగుతుంది. అందువల్లనే మనం రోడ్డులో జాగ్రత్తగా పోవాలి.”



రోడ్డుమీద రాకపోకల కోసం కొన్ని నియమాలు ఉన్నాయి. వాటిని ఇప్పుడు గమనిద్దామా?

ఈ రోజు మీరు ఆడిన ఆటలనుండే ప్రారంభిద్దాం. పాదచారులు పాటించవలసిన రహదారి నియమాలు ఏవో ఎవరికైనా తెలుసా?” అని అడిగారు ఉపాధ్యాయులు.



“పాదచారులకు కేటాయించిన మార్గంలోనే నడవాలి” అన్నది సుశీల.

“అయితే మా ఇంటి దగ్గర అలాంటి మార్గం లేదే” అన్నది మీనా.



"కాలిబాట లేనిచోట రోడ్డుకు ఎడమ ప్రక్కగా వెళ్ళాలి. రోడ్డులో పరుగెత్తరాదు, ఆడకూడదు" అన్నాడు ఐజాక్.

"నేను పాఠశాలకు వెళ్ళేటప్పుడు రోడ్డుకు ఆవలివైపు ఉన్న స్నేహితులతో మాట్లాడుతాను. ఇక మీదట ఆ విధంగా చేయను" అన్నది వసంత.

"ఇది ఇతరుల ఏకాగ్రతకు భంగం కల్గిస్తుంది" అన్నాడు ఉపాధ్యాయుడు.



"నేను ప్రతిరోజు రైలు మార్గాన్ని దాటి బడికి వస్తాను" అన్నాడు కణ్ణన్.

"రైలు మార్గాన్ని దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఎప్పుడు కూడ రైలు పట్టాల మీద నడవకూడదు. హెచ్చరిక దీపం వెలిగినప్పుడు ఏ కారణంచేత కూడ రైలు మార్గాన్ని దాటడానికి ప్రయత్నం చేయకూడదు" అన్నారు ఉపాధ్యాయుడు.




"హమ్మయ్య! ఎన్నో నియమాలు. ఎలా జ్ఞాపకం ఉంచుకోవాలి?" అన్నాడు అర్జున్.

"నేను అడిగే ప్రశ్నలకు ఒప్పా? తప్పా? అని మాత్రం జవాబు చెప్పండి" అన్నారు ఉపాధ్యాయుడు.

విద్యార్థులు ఏమని జవాబులు చెప్పి ఉంటారు.

ఒప్పు అయితే నవ్వు ముఖానికి

తప్పు అయితే ఏడుపు ముఖానికి రంగువేయండి.

కాలిబాటలో నడవడం.

కాలిబాట లేనిచోట రోడ్డులో ఎడమ ప్రక్కగా నడవడం.

రోడ్డు మీద అడ్డంగా పరుగెత్తడం.

రోడ్డుకు దగ్గర లేదా రోడ్డు మీద ఆడడం.

రోడ్డుమీద నడిచేటప్పుడు సెల్‌ఫోనులో మాట్లాడకుండా ఉండడం.

రోడ్డు ప్రక్కనున్న ప్రకటనల పలకల్ని వేడుకగా చూస్తూ నడవడం.

రైలు మార్గం మీద నడవడం.

రైలు మార్గాన్ని దాటడానికి హెచ్చరిక దీపాన్ని గమనించడం.

"ఔను! నిజంగానే నియమాలను గుర్తు పెట్టుకోవడం అంత కష్టం కాదు" నవ్వుతూ అన్నాడు అర్జున్.

మరుసటి రోజు ఉపాధ్యాయుడు తరగతి గదికి ట్రాఫిక్ పోలీసును పిలుచుకుని వచ్చారు. "క్షేమంగా రోడ్డును ఎలా దాటాలి?" అని పోలీసును అడిగింది మీనా.




రక్షకభటుడు తాను తీసుకునివచ్చిన రహదారి నిబంధనలతో కూడిన చిత్రాలను చూపిస్తూ వివరించాడు.



## చిత్రాలు వాటి వివరణ

నగరాలలో పాదచారులు వారికి కేటాయించిన మార్గంలోనే నడవాలి.

పాదచారులకు ప్రత్యేకమార్గం లేనిచోట రోడ్డుకు ఎడమ ప్రక్కగా నడవాలి.



వాహనాలకు సంబంధించిన హెచ్చరికల దీపం.



ఎరుపు — ఆగు

పసుపు — గమనించు

ఆకుపచ్చ — వెళ్ళు

కాలిబాటలో నడిచేవారికి హెచ్చరికల దీపం.

ఎరుపు — ఆగు

ఆకు పచ్చ — వెళ్ళు



ఈ దీపాలు ప్రతి నగరంలో జనం రద్దీగా ఉండే రహదారి కూడలిలో అమర్చబడి ఉంటాయి. వీటిని గమనించి పాదచారులు రోడ్డును దాటాలి.

పాదచారులకోసం ఆకుపచ్చ దీపం వెలుగగానే రోడ్డును దాటాలి. రోడ్డు మీద వేయబడిన తెల్లగీతల మీద నడచి రోడ్డు దాటాలి.



హెచ్చరికదీపం లేనిచోట రోడ్డును దాటునప్పుడు ఇరువైపులా చూడాలి. మొదట కుడివైపు, తరువాత ఎడమవైపు చూడాలి. వాహనాలు ఏవీ రానప్పుడు రహదారిని దాటాలి.

వాహనాల్ని నడిపేవారు చిన్నరోడ్డు నుండి ప్రధానమైన రోడ్డుకు వెళ్ళేటప్పుడు వాహనం యొక్క వేగాన్ని తగ్గించాలి

ప్రధానమైన మార్గాలలో వెళ్ళే వాహనాలకు దారి ఇవ్వాలి.



రక్షిత రైలుమార్గం



రక్షణ లేని రైలుమార్గం



పాఠశాల ఉంది



వేగ నిరోధకం



పల్లం ఉంది



ఎడమ వైపుకు మలుపు



కుడి వైపుకు మలుపు



బస్సు నిలయం



శబ్దం చేయవద్దు

ఈ విధంగా అడ్డుగీత గీసి ఉంటే
వాటిని చేయకూడదని అర్థం.

వాహనాన్ని నడిపేవాడు ఎందుకు శబ్దం చేస్తాడు?



ఏది ఒప్పు? ఏది తప్పు? తప్పు అయితే ఎందుకో చెప్పు.

















చిత్రంలో ఇచ్చిన అంకెలకు సంబంధించిన వాటిని గుర్తించి సరియైన పేర్లతో జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| వీధి దీపం | ◯ | ◯ | ప్రకటనల పలక |
| హెచ్చరిక దీపం | ◯ | ◯ | పాదచారులు రోడ్డుకు దాటడానికి గీతలు |
| కాలిబాట | ◯ | ◯ | ట్రాఫిక్ పోలీస్ |

చిత్రంలో ఎక్కడ ఉండే పాదచారులు ప్రస్తుతం రోడ్డును దాటకూడదు.

రోడ్డును దాటరాదు – ఎరుపు రంగు వేయండి.

ఎవరు రోడ్డు దాటాలి – ఆకుపచ్చ రంగు వేయండి.



ఏ గుర్తులు ఎక్కడ ఉంచాలి?



# మీ జ్ఞాపకం కోసం ..........!

## I. సరియైన పనులు ఏవి?
## సరికాని పనులు ఏవి?( ✔ ) ( ✕ )గుర్తించండి.

1. ఈగవాలిన తినుబండారాలను తినడం ( )
2. వేకువజామునే నిద్రలేవడం ( )
3. ప్రజాహిత స్థలాలలో ఉమ్మివేయడం ( )
4. ప్రాణుల ఎడ ప్రేమతో ఉండడం ( )
5. అనుమతి లేకుండా ఇతరుల వస్తువుల్ని తీసుకోవడం ( )
6. ఆటలాడిన తర్వాత కాళ్ళు, చేతులు కడిగి శుభ్రం చేసుకోవడం ( )
7. తమ వస్తువుల్ని తగిన స్థలాల్లో ఉంచడం ( )
8. తరగతిగదిలో బల్లలపై ఎక్కి ఆడుకోవడం ( )
9. గోడల్ని ఖరాబు (గీతలు) చేయడం ( )
10. తోటి విద్యార్థులకు సహాయపడడం ( )

## II. రంగు వేయండి.

రహదారి హెచ్చరిక దీపంలో ఆ గుర్తుకు (సూచన) తగిన రంగు వేయండి.




## III. జవాబులివ్వండి

1. ప్రజాహిత స్థలాలలో మనం ఏవి నియమాలు పాటించాలి?
2. నగరాలలో రోడ్డుకు అడ్డంగా తెల్లగీతలు ఎందుకు వేయబడ్డాయి?
3. మీ వీధిలో నివసించే వారికి నువ్వు ఏవి రకాలుగా సహాయం చేస్తావు?
4. నాలుగు దిక్కులు ఏవి? మీ బడి ఉన్న చోటు నుండి దిక్కులను వివరించు.
5. రోడ్డును దాటేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

## IV. మీ పాఠశాల చిత్రాన్ని గీయండి.

# 'నేను చేస్తా, నేను చేశా'

('I can, I did')

## విద్యార్థుల అభ్యసన కృత్యాల నమోదు పట్టిక

విషయం :

| వ.సం | తేది | పాఠ్యాంశ సంఖ్య | పాఠ్యభాగం | కృత్యాలు | అభిప్రాయ సూచన |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |